ప్రజాశక్తి

గురువారం 1 ఆగస్టు 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

బాపట్ల జిల్లా అభివృద్ధిపై

నివేదికలు రూపొందించండి..

కలెక్టర్ వెంకటమురళి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా అభివృద్ధి భవిష్యత్తు దర్శినిపై సంక్షిప్త నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. బాపట్ల జిల్లా అభివృద్ధిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల అభివద్ధికి ముఖ్యమైన ఆక్వా పార్క్, నిజాంపట్నం పోర్ట్ విస్తరణ, వాడరేవు పోర్టు నిర్మాణం, చీరాల చేనేత పార్కు, జిల్లాలోని బీచ్‌ల అభివద్ధి, వైద్య కళాశాల నిర్మాణాలపై నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. సూపర్ సిక్స్ విధానం కింద ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినుందన్నారు. చీరాలలో జిల్లా స్థాయి వైద్యశాల ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపాలన్నారు. బాపట్ల అభివద్ధి చేయాల్సిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. అద్దంకిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలల భవనాలను అత్యవసరంగా నిర్మించే అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులను కలుపుతూ 80 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారి ▶ 2లో

సివిలు బదిలీ

7లో ▲

భూ కుంభకోణాల

విచారణ ఏమైనట్టు.?

- ఎన్నికల తర్వాత కనిపించని సిట్ కార్యకలాపాలు
- భూబాధితులకు ఇప్పటికీ దొరకని భరోసా



భూకుంభకోణాలకు సంబంధించిన నకిలీ పత్రాలను పరిశీలిస్తున్న అప్పటి ఎస్‌పి మల్లికాగర్గ్ (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలకు ముందు ఒంగోలు నగరంతో పాటు జిల్లాలో పలు పట్టణాల్లో భూకుంభకోణాలు కలకలం రేకెత్తించాయి. ప్లాట్లు, పొలాలు, ఖరీదైన భూములకు నకిలీపత్రాలు సృష్టించి కొనుగోళ్లు, అమ్మకాలు యథేచ్ఛగా సాగాయి. పక్కాగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అధికారులు, రాజకీయ నేతలు, దళారులు అందరూ కలిసి ఎక్కడో ఉన్న వారి ప్లాట్లను ఎసరు పెట్టారు. ఇందులో పేదలు మొదలు పెద్దల వరకూ బాధితులుగా తేలడం గమనార్హం. ఈ వ్యవహారంలో ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్లు కూడా సస్పెండయ్యారు. కబ్జాదారుల విషయంలో అప్పట్లో మాజీ మంత్రి బాలినేనిపైనా ఆరోపణలు రావడంతో ఆయనే విచారణకు పట్టుబట్టారు. వ్యవహారం సిఎంఒ వరకూ వెళ్లింది. కలెక్టర్, ఎస్పీలపైనే ఆయన అప్పట్లో అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు అప్పటి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. విచారణకు ఆదేశాలు జారీచేసింది. దీంతో పోలీసులు దీనిపై ప్రత్యేక విభాగం పెట్టి పిర్యాదులు చేపట్టారు.విచారణ చేసి సుమారు 80 మందికిపైగా అరెస్టులు చేశారు. బెయిల్‌పై చాలా మంది బయటకు వచ్చేశారు. 150 కేసులకుపైగా అందాయి. చాలా మంది కబ్జాదారులు ఒంగోలు విడిచి పారిపోయారు. ఇపుడు పిర్యాదులను విచారణ పేరుతో కాలయాపన చేశారనే చర్చ సాగుతోంది.అప్పట్లో ప్రజాశక్తిలోనూ కబ్జాలపై పలు కథనాలు వచ్చాయి. అయితే ఎన్నికల తర్వాత సిట్ విచారణ కనిపించడం లేదు. భూకుంభకోణాల వ్యవహారం మరుగున పడింది. బాధితులు మాత్రం పరిష్కారం కానందున తిరుగుతూనే ఉన్నారు. తాజాగా అంజయ్యరోడ్డులోనూ నకిలీ అగ్రిమెంటుతో ఓ కార్పొరేటర్ 100 గదుల ప్లాటును కాజేందుకు పన్నాగం ▶ 2లో



కేజీబీవీలో ఇంటర్

బాలిక ప్రసవం

- వైద్యం అందక మరణించిన మగ శిశువు

మొయిన్ 2లో ▲

భూకుంభకోణాల విచారణ ఏమైనట్టు.?

(మొదటిపేజీ తరువాయి)

పన్నారని ఆయనపై తాలూకా స్టేషన్‌లోనే కేసు పెట్టారు. ఇలా తెరచాటున కబ్జాలు పర్వం నడుస్తోంది. నగరం చుట్టుపక్కల అనేక మంది భూబాధితులు పోలీసులు, కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వారికి పరిష్కారం దొరకలేదు. అప్పట్లో పాలకపక్ష నేతలు చాలా మంది కబ్జాలకు సహకరించారు. రాజీవ్‌నగర్‌లోని భూవివాదం తీవ్ర చర్చకు దారితీసింది. దీన్ని ఆక్రమించిన వారికి పాలకపక్ష కార్పొరేటర్ అండగా ఉన్నట్లు బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఇంకా ముక్తినూతలపాడు సమీపంలోని భూములు కబ్జాకు గురయ్యాయి. నగరంలోనూ పలుచోట్ల నకిలీపత్రాలను అడ్డుపెట్టుకుని ఇళ్లకు స్థలాలకు ఎసరుపెట్టారు. బాధితుల నుంచి పిర్యాదులు మాత్రం స్వీకరించారు. ఇంతలో ఎన్నికలు రావడంతో అవన్నీ పక్కకుపోయాయి. బాధితులకు న్యాయం జరగాలంటే సిట్‌ను కొనసాగించాలంటున్నారు. మరోవైపు ఇటీవల ఒంగోలులో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలోనూ సిట్ వ్యవహారం తెరపైకి వచ్చింది. మాజీ మంత్రి బాలినేని ఒంగోలుకు వచ్చి ఎమ్మెల్యే దామచర్లపై ఆరోపణలు చేశారు. ఈ విమర్శల పర్వంలో భాగంగా సిట్‌ను తానే వేయించానని బాలినేని గుర్తుచేశారు. అదే రోజు స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల కూడా బాలినేని వియ్యంకుడి విల్లాలపై కమిటీ వేయిస్తామన్నారు. సిట్‌ను తానే వేయించి భూకబ్జాలపై విచారణ పూర్తిచేస్తామని కూడా ప్రకటించారు. ఏదేమైనా భూకుంభకోణాలపై ఏర్పాటైన సిట్ తన కర్తవ్యాన్ని పూర్తిగా నిర్వర్తించలేదు. బాధితులకు న్యాయం జరగాల్సి ఉంది. రాజకీయంగానూ ఆర్థికంగానూ శక్తి ఉన్న వాళ్లు మాత్రం కబ్జాల నుంచి తమ భూములను ఏదో రకంగా కాపాడుకుంటున్నారు. ఏ ఆధారం లేని వాళ్లు మాత్రం ఇక్కట్లు పడుతున్నారు.

బాపట్ల అభివృద్ధికి నివేదికలు రూపొందించండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణానికి రూ 83 కోట్ల మంజూరు పై నివేదిక ఇవ్వాలన్నారు. బాపట్ల పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ అవసరంపై నివేదిక పంపాలన్నారు. నూతన జిల్లాగా ఏర్పడిన బాపట్ల కు జిల్లా అధికారులు,సిబ్బంది, నిధుల కొరత అధికంగా ఉందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలన్నారు. పంట కాలువల పూడిక తీత పనులు నీరు విడుదలైనప్పుడు కాకుండా వేసవి లోనే చేపట్టేలా స్పష్టమైన నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నిరుద్యోగ యువతను గుర్తించే అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్య, నిధుల అవసరంపై ప్రాథమిక వివరాలు సేకరించాలన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడానికి ఎంత నిధులు ఖర్చు అవుతాయో ప్రాథమిక అంచనాలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రతి మహిళకు రూ 15 వేలు చొప్పున ప్రభుత్వం ఇవ్వడానికి నిధులు ఏ మేరకు అవసరం అవుతాయో అంచనా తయారు చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఆక్యుఫెన్సీ రేషియో ఆధారంగా ప్రాథమిక నివేదిక రూపొందించాలన్నారు. రైతులకు ప్రభుత్వం ఇవ్వనున్న నగదు పై ప్రాథమిక అంచనాలను రూపొందించి నివేదిక ఇవ్వాలన్నారు. ఎన్టీఆర్ పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు సమర్థంగా చేపట్టాలన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ముర్రుపాల ప్రాధాన్యతపై మహిళలందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సమావేశం లో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో భాగంగా తెనాలి వాస్తవ్యులు కీ.శే. శనగల శివ రామప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అపర్ణ, ప్రసన్న బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ట్రెజరర్ శనగల రమణ, చైర్మన్ వేమా కవిత వైస్ చైర్మన్ హసీనా బేగం, సెక్రటరీ చివుకుల రామగోపాల్, జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు పావులూరి నారాయణస్వామి చౌదరి, చలువాది చంద్రావతి, శీలం మల్లారెడ్డి, దాచర్ల శివయ్య, కొప్పోలు శ్రీనివాసరావు, కర్ర జయరావ్, వేమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ నివాసంలో ఆయనను బుధవారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్‌ను శాలువాతో సత్కరించారు.



ఎమ్మెల్యే బీఎన్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్

అధికారులు, పార్టీ నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి

ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ అధికారులు, పార్టీల నాయకులు ఇంటింటికీ తిరిగి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఏ విధమైన జాప్యం జరగకూడదని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ నగదు పెంచి లబ్ధిదారులకు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంద ని అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఫొటోలు తీసి పార్టీ కార్యాలయానికి పంపడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని సూచించారు.

ప్రకటన

నా క్లయింట్ డివిజనల్ మేనేజర్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రీజినల్ ఆఫీసు నెల్లూరు వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా బాపట్ల జిల్లా, రేపల్లె సబ్ రిజిస్ట్రేషన్ – నగరం మండలము – అల్లపర్రు గ్రామము సర్వే నెం.307–2 లో 21 సెంట్లు or 9687.519378 చదరపు అడుగుల భూమికి యజమాని అయిన షేక్ జిలాని అను వారు నీలం వీరేంద్రనాథ్ అను వారికి లీజు అగ్రిమెంట్ చేయగా సదరు నీలం వీరేంద్రనాథ్ అనువారు హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ వారికి పెట్రోలు బంకు వ్యాపార నిమిత్తము 20 సం.ములు సబ్ లీజుకు ఇచ్చుటకు అంగీకారము తెలిపినారు. కావున సదరు స్థలములో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషను లిమిటెడ్ వారికి లీజుకు ఇచ్చుటకు ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నెల్లూరు వారికి వ్రాతపూర్వకముగా ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల తదుపరి వచ్చు ఆక్షేపణలను పరిగణ లోనికి తీసుకొనబడవని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

కె.నాగ ఆంజనేయులు
న్యాయవాది.
రేపల్లె, బాపట్ల జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం: 89/2022
ఇన్
ఓ.ఎస్. నెం: 24/2020

దోగిపర్తి గురవయ్య ... డి.హెచ్.ఆర్
వర్సెస్
1) తిరువీధి పెద్ద వెంకటేశ్వర్లు (చనిపోయినందున వారసులు)
2) తిరువీధి సుధారాణి మరియు ఇతరులు ...... జె.డి.ఆర్స్
టు,
2) తిరువీధి సుధారాణి,
భర్త: లేట్ పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 43 సం॥,
3) తిరువీధి విద్యాసాగర్,
తండ్రి: లేట్ పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 26 సం॥,
4) తిరువీధి సత్యనారాయణ,
తండ్రి: లేట్ పెద్ద వెంకటేశ్వర్లు, వయసు: 24 సం॥,
పై వారందరి నివాసం: డోర్ నెం: 7–27, 10వ వార్డు, విజయ టాకీస్ రోడ్డు, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్‌లకు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి. నోటీసులు జారీ చేయుటకు గాను కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 14–08–2024న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా మీ వకీలు ద్వారా హాజరై పై కోర్టులో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 14–08–2024 ఇట్లు
మార్కాపురం **గెల్లి చౌడేశ్వరరావు**
అడ్వకేట్, మార్కాపురం.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA NO : 1857/2022
IN
OS NO : 1385/2022

కరిచేటి అనసూర్యమ్మ అలియాస్ అనసూయమ్మ వగైరాలు .... పిటిషనర్స్
మరియు
కరిచేటి సరోజినీ వగైరాలు ... రెస్పాండెంట్స్

ప్రకటన

To
1వ రెస్పాండెంట్
కరిచేటి సరోజిని, భర్త లేటు బ్రహ్మయ్య ,
బోద్ధులూరి వారి పాలెం గ్రామం,
వయా ఉలిచి (పోస్టు), ఒంగోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషన్ లో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ముట్టనందన మీ హాజరు నిమిత్తం తేది 24-09-2024న వాయిదా అయియున్నది తేది 24-09-2024 న ఉదయం 10.30 నిమిషాల కు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను లెని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలుసుకోగలరు

// శ్రీ కోర్టు వారి అనుమతి మేరకు //

వాయిదా తేదీ : 24-09-2024

ఇట్లు
యం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
పిటిషనర్ తరపున అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెంబర్ : 9866729690

నోటీసు
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
IA NO : 1640/2014
IN
IP NO : 16/1968

Between
అల్లం మహాలక్ష్మమ్మ (డైడ్) మరియు వగైరాలు ... పిటిషనర్స్
మరియు
కొత్త మాసు లక్ష్మీ నారాయణ మరియు వగైరాలు ... రెస్పాండెంట్స్

To
R33) మట్టుపల్లి నాగలక్ష్మీ
భర్త లేటు ప్రభాకరరావు
అద్దంకి టౌన్ మరియు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబర్ గల Petition లో వాది అయిన అల్లం మహా లక్ష్మమ్మ (died) మరియు వగైరా లు Petition దాఖలు చేసి యున్నారు. పై కోర్టు వారు మీకు ఎన్ని సార్లు నోటీసు లు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు కావున మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ : 23-08-2024 న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపగలరు లేనియెడల పైకోర్టు వారు మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
బండారు లక్ష్మీనారాయణరావు
అడ్వకేట్, ఒంగోలు

IN THE COUNT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) COURT BAPATLA..
O.S. No.78/2021.

Karanam ChandraMouli .... Plaintiff..
And
Tella Prasantha Kumar ....Defendant

దావా సమను

పై నెంబరు దావా లో ప్రతివాది పై వాది ప్రోమిసరీ నోటు దావా దాఖలు చేయగా, శ్రీకోర్టువారు దావాసమను జారీచేయమని ఉత్తర్వులు ఇచ్చి యున్నంతలో ప్రతివాదికి పలుమార్లు దావా సమను బత్తా చెల్లించి యున్నాడు. సదరు దావా సమను బత్తా ను సదరు ప్రతివాది తీసుకొనక కావాలని కాలయాపన చేయుచున్నాడు.కనుక శ్రీకోర్టువారు పేపరు పబ్లికేషను ద్వారా సదరుదావా సమను ప్రతివాదికి జారీ చేయమని ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు. కావునా పైనెంబరు దావాలో ప్రతివాది అయిన Tella PrasantaKumar S/o Peda Subbaiah, House No.19/3/68/A Naralasetti Palem, Bapatla, Bapatla District. అను వారు పైకోర్టువారి ఎదుట ది.08-08-2024 న ఉదయం 10:30 గంటలకు పరోక్షముగా గాని వకీలుద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరములు తెలుపు కోవలెను.లేనియెడల మీపరోక్షములో సదరు దావాను శ్రీ కోర్టువారు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది : 8-08-2024.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు,
Nallamothu Subba Rao,
Advocate, Bapatla-522101,
Cell No.9866331763.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO : 1385/2022

కరిచేటి అనసూర్యమ్మ అలియాస్ అనసూయమ్మ వగైరాలు .... వాదులు
మరియు
కరిచేటి సరోజినీ వగైరాలు ...ప్రతివాదులు

ప్రకటన

To
1వ ప్రతివాది
కరిచేటి సరోజిని, భర్త లేటు బ్రహ్మయ్య ,
బోద్ధులూరి వారి పాలెం గ్రామం,
వయా ఉలిచి(పోస్టు), ఒంగోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ముట్టనందన మీ హాజరు నిమిత్తం తేది 24-09-2024న వాయిదా అయియున్నది తేది 24-09-2024న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను లెని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలుసుకోగలరు

// శ్రీ కోర్టు వారి అనుమతి మేరకు //

వాయిదా తేదీ : 24-09-2024

ఇట్లు
యం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
వాది తరపున అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ నెంబర్ : 9866729690

సమస్యల పరిష్కారానికి సమష్టి నిర్ణయాలు

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ల సంఘం తీర్మానం

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ పరిశ్రమల సమస్యల పరిష్కారానికి సమష్టిగా నిర్ణయాలు తీసుకోవాలని గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ల యజమానులు తీర్మానించారు. బుధవారం రామతీర్థంలోని వీటీసీ సెంటర్‌లో చీమకుర్తి పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం, ఆర్‌ఎల్‌పురం పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం, బూదవాడ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం, ఏలూరు రోడ్డు పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశానికి యర్రగుంట్ల శ్రీనివాసరావు(వైఎస్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు ఆమోదించారు. గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లకు ఆదివారం సెలవు దినంగా యజమాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు ఏడాదిగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. విద్యుత్ ధరల భారం, ముడిరాయి కొరత, దళారుల పాత్ర పెరగడం, దళారుల ఇష్టారాజ్యం లాంటి అంశాలు పరిశ్రమను కుదిపేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పాలిషింగ్ సంఘాలు ఏకత్రాటిపై నిలచి సమస్యల పరిష్కారం కోసం ఒకే వేదికపైకి వచ్చినట్లు తెలిపారు. అన్ని యూనిట్లు ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు యూనిట్లు బంద్ చేయాలని తీర్మానించారు. దీని వలన తక్కువ ఉత్పత్తి జరిగి రేట్లు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. దొంగ బిల్లులతో మెటీరియల్ రవాణాను అరికట్టాలని తీర్మానించారు. దొంగ బిల్లుల వలన యజమానులు ఇబ్బందులు పడుతున్నారనీ, కఠినంగా వ్యవహరించి సమస్య పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం, అధికారులతో సంప్రదింపులు సమిష్టిగా జరగాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఏరియా పాలిషింగ్ యూనిట్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర, జిల్లా ప్రతినిధి కందిమళ్ళ గంగాధరరావు, ఎస్‌కె అహమ్మద్‌బాషా, గౌరవాధ్యక్షులు సిహెచ్ మస్తాన్‌రెడ్డి, ఆర్‌ఎల్‌పురం ఏరియా ప్రతినిధులు మలినేని వెంకటేశ్వర్లు (బుల్లోడు), కెఎస్‌ఆర్, యర్రగుంట శ్రీను, కె.రాము, బూదవాడ ఏరియా యూనియన్ ప్రతినిధులు లగడపాటి శ్రీనివాసరావు, ఇంటూరి భవాని ప్రసాదు, శ్వేత సురేష్, బిఎ ప్రసాదరెడ్డి, ఏలూరిరోడ్డు ఏరియా యూనియన్ ప్రతినిధులు సుబ్బారావు, సురేష్, పాలిసింగ్ యూనిట్ల యజమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



విటిసి సెంటర్‌లో సమావేశమైన గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు

గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి-రాచర్ల



కానిస్టేబుల్ రవి(ఫైల్)

రాచర్ల మండలం అన్నంపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ సిరిగిరి రవి మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ దగ్గర విధి నిర్వహణలో ఉండగా రవి గుండె పోటుకు గురయ్యారు. స్థానికులు వైద్యశాలకు తరలించగా అప్పటికే రవి మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. రవి మృతదేహాన్ని స్వగ్రామం అన్నం పల్లె గ్రామంలో ఉంచారు. రవి మృతదేహానికి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి నివాళులు అర్పించారు. మృతుడు రవి అన్నంపల్లె గ్రామ సర్పంచ్ సిరిగిరి రమేష్‌కి సోదరుడు. బుధవారం పోలీసు లాంఛనాలతో రవి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, మండల సర్పంచులు పాల్గొన్నారు.

నేడు పెద్దదోర్నాలకు మంత్రుల రాక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలకు గురువారం రాష్ట్ర భారీ నీటిపారుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ రానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి బుధవారం తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం రానున్న నేపథ్యంలో ఈ ఇద్దరు మంత్రులు ఆ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో సాయంత్రం 3 గంటలకు పెద్దదోర్నాల వస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఇద్దరు మంత్రులతోపాటు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కూడా పాల్గొంటారన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల కేంద్రమైన మద్దిపాడులోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని బుధవారం జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు వివిధ కృత్యాల ద్వారా ప్రత్యేక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగించే భోధనోపాకరణాలు వినియోగంను పరిశీలించి రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా రిసోర్స్ పర్సన్స్ సహిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు పహారా మధ్య ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి- టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని దావగూడూరులోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ భూములు కౌలుకు బుధవారం అధికారులు వేలం నిర్వహించారు. ఈ సంవత్సరం రైతులకు పొగాకులో లాభాలు రావడంతో వేలం ప్రక్రియలో భారీగా పాల్గొన్నారు. వేలం పాటలో కొన్ని ప్లాట్లు పాడేందుకు రైతులు ముందుకు రాగా, మరి కొన్ని ప్లాట్ల విషయంలో రైతుల మధ్య సఖ్యత లేక పోవడంతో ఆలయ పరిసరాలలో ఘర్షణ, ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఘర్షణ వాతావరణం జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మరి కొన్ని ప్లాట్లు అధిక ధరలంటూ పాడేందుకు రైతులు సాహసించక పోవడంతో రెండు గంటలు వేలం పాట అర్ధంతరంగా ఆగిపోయింది. గత సంవత్సరం రూ.60 లక్షలు కౌలు బకాయికి గాను రూ.40 లక్షలు మాత్రమే దేవాలదాయ అధికారులు కౌలు వసూలు చేశారు. మరో రూ.20 లక్షల వరకు రైతుల నుంచి కౌలు బకాయి వసూలు కావాల్సి ఉంది. జరుగుమల్లి యస్ఐ వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎలాంటి ఘర్షణలు జరుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వేలంపాటదారులను వారిస్తున్న పోలీసులు



యూసూబ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

యూసూబ్ మృతి టీడీపీకి తీరని లోటు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో 40 సంవత్సరాలు పాటు టీడీపీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఎస్ఎండి యూసూబ్ మృతి పార్టీకి తీరని లోటని యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. బుధవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. యూసూబ్ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, మెడబలిమి అచ్చుతరావు, కోటయ్య, వేగినాటి శ్రీనివాస్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛను: ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలోని అన్ని పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఆగస్టు ఒకటో తేదీన ఉదయం ఆరు గంటల నుండి సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తారని ఎంపీడీవో నరసింహారావు పత్రిక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తము 5,662 పెన్షన్లకు గాను నగదును సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అందరూ ఇంటి వద్దనే ఉండి సచివాలయ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో కోరారు.

విధిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-కొండపి

ద్విచక్రవాహనదారులు అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని కొండపి సర్కిల్ సిఐ వై.పాండురంగారావు అన్నారు. బుధవారం కొండపిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై ఆర్టీవో ఇచ్చిన నెంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నెంబర్ ప్లేట్లు వాడకూడదన్నారు. నెంబర్ ప్లేటు కనపడకుండా ఎలాంటి గుర్తులు కానీ ఫోటోలు గాని ఉండకూడదని తెలిపారు. మాదకద్రవ్యాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందేలు గురించి సమాచారం తెలిస్తే సీఐ 9966772727, ఎస్సై 9121102109 ఫోన్ నెంబర్లలో తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు.



ట్రాక్టర్‌ను ఢీకొనడంతో చెల్లాచెదురైన పొగాకు బేళ్లు

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-మేదరమెట్ల

పొగాకు చెక్కులతో వస్తున్న ట్రాక్టర్‌ను ట్రాలీ లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. మేదరమెట్ల బైపాస్‌లోని ఫ్లైఓవర్ సమీపంలో ఈ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అద్దంకి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ట్రాక్టరు చెక్కులతో వెల్లంపల్లి నుంచి వస్తున్న క్రమంలో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ బి.శేషారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మేదరమెట్ల ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన రాజుకొండయ్య

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తనుకుమడుగు గూడెంకు చెందిన కుడుముల రాజుకొండయ్య వ్యక్తిగత పనుల నిమిత్తం పెద్దదోర్నాల వస్తుండగా ఆత్మకూరు వెళ్తున్న లారీ ఢీకొంది.. ఈ ప్రమాదంలో రాజుకొండయ్యకు తీవ్ర గాయాలు కాగా 108 ద్వారా దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు.

మద్యం బాటిళ్ల ధ్వంసం

ప్రజాశక్తి - మద్దిపాడు

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు, దాడుల్లో పట్టుబడిన మద్యం సీసాలను బుధవారం మద్దిపాడు స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్, ఒంగోలు రూరల్ సిఐ టిఎక్స్ అజయ్ కుమార్, ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మజ్దూర్ లక్ష్మమ్మ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో గార్గ్ మజ్దూర్‌గా 32 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన మన్నెపల్లి లక్ష్మమ్మ సేవలు మరువలేనివని ఆర్అండ్‌బీ డీఈఈ బి.రమణయ్య అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని అర్అండ్‌బి అతిథి గృహ ఆవరణలో లక్ష్మమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి జేఈఈ ఆర్ సందీప్ నాయక్, కాంట్రాక్టర్లు వెంకటరెడ్డి, సూర్యం, వికలాంగుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బూదాల చిన్నయ్య, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ సభ్యుడు మందా మరియబాబు, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆలేటి నాగయ్య, ఆర్అండ్‌బీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండ్ల సుబ్బయ్య, ఆర్అండ్‌బీ సిబ్బంది షేక్ మహబూబ్ సుభాని, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల తహశీల్దారుగా కృష్ణకాంత్

ప్రజాశక్తి-బాపట్ల



బాపట్ల నూతన తహశీల్దారుగా పి కృష్ణకాంత్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో వేటపాలెం తహశీల్దారుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కృష్ణకాంత్ తహశీల్దారుగా బదిలీపై బాపట్లకు వచ్చారు. ఎన్నికల అనంతరం జరిగిన తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా కృష్ణకాంత్ ఇక్కడికి వచ్చారు. ఎన్నికల సమయంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన శ్రావణ్ కుమార్ ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు.



తహశీల్దారు ప్రభాకరరావుకు సిబ్బంది అభినందనలు

చినగంజాం తహశీల్దారుగా ప్రభాకరరావు

ప్రజాశక్తి-చిన్నగంజాం

స్థానిక తహసీల్దారుగా జె ప్రభాకరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభాకర్‌రావు చీరాల తహశీల్దారుగా పనిచేస్తూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగం గా గుంటూరు జిల్లా పెదకూరపాడులో పని చేసి తాజా బదిలీల్లో చిన్నగంజాం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో నిర్లక్ష్యానికి, ఉదాసీనతకు తావు లేకుండా పనిచేస్తానని తెలిపారు. సిబ్బంది ఎవరైనా విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ముందుగా కార్యాలయ సిబ్బంది తహశీల్దారు ప్రభాకర్ రావుకు సిబ్బంది పూలబొకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీకాంత్, వీఆర్వోలు సత్యనారాయణ, మునీర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

సంతమాగులూరుకు రవిబాబు

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు తహసీల్దారుగా కే రవిబాబు బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రవిబాబు దుగ్గిరాల తహశీల్దారుగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అలాగే ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన టి ప్రశాంతి మార్టూరు బదిలీపై వెళ్లారు. రవిబాబుకు టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, ఉపాధ్యాయులు సురేష్, రంగబాబు, సుబ్రమణ్యం, అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

చుండూరు తహశీల్దారుగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-చుండూరు

వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం చుండూరు తహశీల్దారుగా బుధవారం దేవిరెడ్డి మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టర్ ఆఫీసులో ఏవోగా బాధ్యతలు చేస్తున్న దేవిరెడ్డి మల్లికార్జునరావు చుండూరు తహశీల్దారుగా నియమితులయ్యారు. ఆయనను తహశీల్దారు కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు స్వాగతం పలికి పూలమాలతో అభినందించారు.

విధులలో చేరిక

ప్రజాశక్తి-యద్దనపూడి

యద్దనపూడి తహశీల్దారుగా కె రవికుమార్ బుధవారం విధులలో చేరారు. గతంలో తహశీల్దారుగా ఇక్కడ పని చేస్తూ సాధారణ ఎన్నికల బదిలీలలో భాగంగా నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు వెళ్లారు. ఎన్నికల అనంతరం తహశీల్దారుగా మరల ఇక్కడకు వచ్చారు. తహశీల్దారు డిటి మస్తాన్‌రావు, ఆర్ఐ విష్ణు, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, విఆర్ఒ సత్యం అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన తహశీల్దారు పార్వతి

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక మండల తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించనున్న పీ పార్వతి మద్దులూరి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్యను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.



టోల్ ప్లాజా యూనియన్ కార్యదర్శి

అక్రమ బదిలీ నిలిపివేయండి

- డిమాండ్లు పరిష్కరించమని కోరితే.. కక్షసాధింపు దారుణం
- సిబ్బందిని బెదిరిస్తున్న టోల్ ప్లాజా మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి
- కార్మికుల డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం
- సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్



మజుందార్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

న్యాయమైన కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న బొల్లాపల్లి టోల్ ప్లాజా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజును, సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ యాజమాన్యం మహారాష్ట్రలోని టోల్ ప్లాజాకు అక్రమంగా బదిలీ చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ విమర్శించారు. బొల్లాపల్లి టోల్ ప్లాజా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ కార్యదర్శి శ్రీనివాసరాజు ప్రశ్నించడంతో సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న రెసి యాజమాన్యంలో ఉలికిపాటు మొదలైందని అన్నారు. టోల్ ప్లాజా యూనియన్‌ను బలహీనపరచడానికి కార్మికులను వేధింపులకు గురిచేస్తే పోరాటం ఉధృతం చేస్తామని మజుందార్ హెచ్చరించారు. సిఐటియు సహకారంతో టోల్ ప్లాజా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన శ్రీనివాసరాజుపై కుట్రపూరితంగా పక్క రాష్ట్రానికి బదిలీ వేటు వేయడం రేసి యాజమాన్య నిరంకుశ ధోరణికి దర్పణం పడుతోందని అన్నారు. బొల్లాపల్లి వద్ద టోల్ ప్లాజా ఏర్పాటుకు కొండమంజులూరు బొల్లాపల్లి ప్రాంత రైతులు తమ భూములు ఇచ్చి సహకరిస్తే.. ఆ ప్రాంతానికి చెందిన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని యాజమాన్యాన్ని ప్రాధేయపడుతుంటే నిరంకుశ ధోరణితో కార్మికులను బెదిరిస్తూ.. వేధింపులకు గురిచేస్తున్న టోల్ ప్లాజా అసిస్టెంట్ మేనేజర్ శ్రీమన్నారాయణపై చర్యలు తీసుకోవాలని మజుందార్ డిమాండ్ చేశారు. రెసి కంపెనీ యాజమాన్యం స్పందించి ప్రజల్లో టోల్ ప్లాజా కార్మికుడిగా పని చేస్తున్న యూనియన్ కార్యదర్శి శ్రీనివాసరాజు బదిలీని నిలిపివేయాలని, లేనిపక్షంలో స్థానిక రైతులు, కార్మికుల సహకారంతో ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్ హెచ్చరించారు.



పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

ఏల్చూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో పారిశుధ్య పనులు ఐదు రోజుల నుంచి చురుగ్గా జరుగుతున్నాయని గ్రామ సర్పంచి మందా సూరిబాబు, గ్రామ కార్యదర్శి బ్రహ్మానాయుడు తెలిపారు. గ్రామంలో 13 వేలమంది జనాభా నివసిస్తున్నారు. పదివేల మంది ఓటర్లు ఉన్నారు. గ్రామపంచాయతీ 14 వార్డులు కలిగి ఉంది. అయితే గ్రామంలో రెండేళ్లగా పంచాయతీ నిధులు విడుదల కాకపోవటంతో వీధుల వెంట మురికి తిష్ట వేసి దుర్వాసన వెదజల్లుతూ అంటు రోగాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం మారి టిడిపి ప్రభుత్వం రావడంతో గ్రామ టిడిపి నాయకులు దుద్దేల గాలెయ్య చొరవతో గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీకి ఎనిమిది లక్షల రూపాయలు కేటాయించారు. రోజుకి 30 మంది కూలీలు, ఒక జెసిబితో పనులు జరుగుతున్నాయి అన్నారు. ఒక వారం రోజుల్లో మురికి రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

మంచినీటి పైపులైన్‌కు భూమి పూజ

ప్రజాశక్తి-నిజాంపట్నం



నీటి పైపు లైన్‌కు భూమి పూజ చేస్తున్న శివప్రసాద్

గ్రామాల్లో మంచినీటి సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అనగాని సోదరుడు, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని నిజాంపట్నం పంచాయతీ కోసూరు వారి పాలెం గ్రామం శివారు నుంచి అముదాలపల్లి పంచాయతీ చింతరేవు గ్రామం వరకు వేస్తున్న నూతన మంచినీటి పైపు లైన్‌కు బుధవారం అయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తొలుత నర్రా సుబ్బయ్యతో కలిసి ఆయన గుడారంకమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దానిలో భాగంగా చింతరేవు గ్రామానికి నూతన మంచినీటి పైపు లైన్‌ను వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఓ వెంకట్ యాదవ్, పందరబోయిన కృష్ణ, పందరబోయిన శ్రీనివాసరావు, కొనికి వెంకట్రావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

37 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి-రేపల్లె



సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఒక కోటి 56 లక్షల 92 వేల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ తెలిపారు. బుధవారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ కట్టా మంగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రధాన రహదారి మార్గాల్లో డ్రైనేజీలలో పూడికతీత పనులు, నీటి సరఫరా, రోడ్లు, పార్కుల అభివృద్ధి, శానిటేషన్ మెరుగుదల, కొత్తగా శానిటేషన్ అభివృద్ధి పరిచేందుకు ట్రాక్టర్ల కొనుగోలు, అన్న క్యాంటీన్ పున్న ప్రారంభానికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ వార్డు సచివాలయాల్లో నూతనంగా కంప్యూటర్లు మరమ్మతుల కోసం 14 లక్షల రూపాయలు ఖర్చు చేసి కొత్తవి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, ఐదో వార్డు కౌన్సిలర్ నీలా లక్ష్మణబాబు, సమావేశంలో మాట్లాడారు. విన్నవించినప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.

చీరాల ప్రజలకు రుణపడి ఉంటా: ఎమ్మెల్యే

- కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య ప్రమాణ స్వీకారం
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన చైర్మన్, కౌన్సిలర్లు
- 2 మినహా 66 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గంలో 2009లోనే ఎమ్మెల్యేగా పోటీకి ప్రయత్నం చేశానని అయితే ఆ అవకాశం 2024 రావటం చీరాల ప్రజలు అందరూ తనకు అండగా నిలబడి నమ్మకంతో 20 వేలకు పైగా అత్యధిక మెజారిటీతో గెలిపించారని అందుకు చీరాల నియోజకవర్గం ప్రజలకు తాను రుణ పడి ఉంటానని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ చక్రవర్తి కౌన్సిల్ సమావేశానికి తొలిసారిగా హాజరైన ఎమ్మెల్యే కొండయ్యతో ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 68 అంశాలలో 2 మినహా మిగిలిన 66 అంశాలు అన్నింటికీ ఆమోదం తెలిపారు. అయితే 28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు తమ వార్డులోని దండుబాట డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మరమ్మతులకు అధికంగా నిధులు కేటాయించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరారు. అదేవిధంగా 19వ వార్డు కౌన్సిలర్ ముంచాల సాంబశివరావు మాట్లాడుతూ తమ వార్డు అంతా కుందేరుకు ఆనుకొని రామకృష్ణాపురం పంచాయతీ వరకు ఉందని, తమ వార్డులో కాలువ పూడికలకు, పారిశుధ్య పనులకు కూడా అధిక నిధులు కేటాయించా లని అన్నారు. 31,32,33 వార్డులు వెనుకబడిన వార్డులు అని, తమ వార్డులను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులు చేయాలని కోరారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు కమిషనర్ చేపట్టాలని 4వ వార్డు కౌన్సిలర్ జగదీష్ అన్నారు. మొత్తంగా కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. అనంతరం కౌన్సిలర్లు అందరూ ఎమ్మెల్యే కొండయ్యకు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చీరాలను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే కొండయ్య

చీరాల పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి తొలిసారి హాజరైన ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుతోపాటు కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో రెండు మండలాలో పంచాయతీ ఎన్నికలు జరగలేదని, కౌన్సిల్ సభ్యులు ఉన్న చీరాల పట్టణాన్ని స్మార్ట్ టౌన్ గా తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని అన్నారు. చీరాలలో అన్ని వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గడిచిపోయిన రోజులను వదిలేసి చీరాల పట్టణాభివృద్ధి అనే అజెండాను కౌన్సిలర్లు అందరూ కలిగి ఉండాలని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. వార్డులో సమస్యలను పరిష్కరించే విధంగా కౌన్సిలర్లు అందరూ తనకు సహకరించాలని ఆయన కోరారు.





కౌన్సిల్ సభ్యులతో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య (ఇన్‌సెట్‌లో) ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే

మహిళలపై దాడులను అరికట్టాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-దర్శి

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, డ్రగ్స్ నిషేధం కోసం ప్రభుత్వమే సదస్సులు నిర్వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న కోరారు. దర్శి బాలికల హైస్కూల్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నట్లు తెలిపారు. బాలికలపై లైంగిక వేధింపులు హెచ్చుమీరినట్లు తెలిపారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్‌ను అరికట్టే విధంగా వాటిపై నిషేధం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకొని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. దేశంలో నిరుద్యోగుల శాతం ఎక్కువగా ఉందని, యువత, యువకులు ఖాళీగా ఉండటం వల్లే ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కొన్ని లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిన భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. దొనకొండను పారిశ్రామికంగా అభివద్ధి చేయాలన్నారు. దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులను పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, మహిళలపై జరుగుతున్న దాడులపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాదర్‌మస్తాన్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులడు కెవి. పిచ్చయ్య, రైతు సంఘం నాయకుడు సందు వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకుడు కంట వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు

పరిహార బాండ్లు అందజేత




బాండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మండల పరిధిలోని పునుగోడు ఎస్‌టి కాలనీ వద్ద ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యుత్ షాక్‌తో మతి చెందిన కామినేని బాలాజీ, నజీర్ ఖాన్ , వీరమాసి గౌతమ్ కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు చేసిన పరిహారం ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యుత్ షాక్‌తో విద్యార్థులు మతి చెందడం బాధాకమమన్నారు. ఘటన జరిగిన వెంటనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో స్పందించిన సిఎం విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారన్నారు. ఆ కుటుంబాల ఓదార్పు కోసం ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వ సాయం అందజేసినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఇఇ ఎం.హరిబాబు, ఎడిఇ ఆర్. ఉమాకాంత్, విద్యుత్ అధికారులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్ ,తమినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసి ఎన్నికలకు

నేడు నోటిఫికేషన్ విడుదల



మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్‌ఎంసి(స్కూలు మేనేజ్‌మెంట్ ఎన్నికలు) నిర్వహించాలని ఎంఇఒలు డివిఎల్. నరసింహారావు, కె. శివాజీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయుల బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌ఎంసి ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈనెల 8న ఎన్నికలు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఎన్నికల ప్రవర్తనావళి ప్రకారం ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వహణపై ప్రధాన ోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వివిధ కాంప్లెక్స్‌ల ఛైర్మన్లు బండి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, భాస్కరశాస్త్రి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : పాఠశాల యాజమాన్య కమిటీలకు ఈనెల 8న ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎంఇఒ రాజాల కొండారెడ్డి తెలిపారు. ఈనెల 1న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాలను పాఠశాలల నోటీసు బోర్డులో గురువారం ప్రచురించనున్నట్లు ఆయన తెలిపారు.

వాహన చోదకులు హెల్మెట్ ధరించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి- కనిగిరి

ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మున్సిపాలిటీ ఛైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, న్యాయవాది పాశం పిచ్చయ్య కోరారు. కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు ఇక నుంచి వాహనం నడిపే వారితో పాటు వారి వెనుక ఉన్నవారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో మతి చెందిన వారిలో అధిక శాతం మంది యువత ఉన్నారన్నారు. వారి మృతి తల్లిదండ్రులతో పాటు దేశానికి కూడా తీరని నష్టమని తెలిపారు. మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్‌చంద్ర నేతత్వంలో కనిగిరి మండల సేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్, పోలీస్ శాఖ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ ఛైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్,జిఎస్‌అండ్ జిడి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,ఎస్ఇఐఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ రాష్ట్ర ఇన్‌ఛార్జి రాజేష్,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ఒరిగిన విద్యుత్ స్తంభాలు - పట్టించుకోని అధికారులు



ఒరిగిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి- పామూరు

మండలంలోని వగంపల్లి పంచాయతీలో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి సంవత్సరాలు గడుస్తోంది. అయినప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదానికి గురికావాల్సి వస్తుం దోని రైతులు, వ్యవసాయ కూలీలు పశువుల పోషకులు భయాందోళన చెందుతున్నారు. ఈ పాటికే విద్యుత్ తీగలు తగిలి షాక్ గురికావడంతో దూబగుంట, మోపాడు, బోడవాడ గ్రామాల్లో పశువులు చనిపోయాయి. మోపాడు చెరువు ఆయకట్టు కింద వ్యవసాయ భూములో స్తంభాలు ఒరిగిపోయి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు, పశుపోషకులు, ప్రజలు కోరుతున్నారు.



కోటయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోటయ్య మాస్టార్‌కు సన్మానం

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

కొప్పోలులోని బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోడెల కోటయ్య బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సన్మాన సభ నిర్వహించారు. కోటయ్య, సుభాషిణి దంపతులను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యాభివృద్ధి కోటయ్య మాస్టార్ చేసి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజవాడ సుందరరామయ్య ఎయిడెడ్ స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధదిలోని అల్లూరు హరిజనవాడ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఒలు పద్మావతి, తులసి కుమారి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని పేద విద్యార్థుల కోసం నిరంతర కష్టపడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకొచ్చిన పాదర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతా రాము కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఎంపిటిసి శాంతారావు, ఉపాధ్యాయులు హనుమంతరావు, మేరీ ,జయలత, సురేష్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు

నారాయణరావుకు సన్మానం

ప్రజాశక్లి-టంగుటూరు

పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిల్ నారాయణరావు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సన్మానసభ నిర్వహించారు. సభలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పాల్గొని నారాయణరావు సేవలను కొనియాడారు. అనంతరం నారాయణరావును ఘనంగా సన్మించారు. విద్యార్థులకు నీట్, ఎంసెట్ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సరోజ సేవ పౌండేషన్ అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కసుకుర్తి శ్రీధర్, కళాశాల అధ్యాపకులు తొట్టెంపూడి చక్రపాణి, నరహరి, దాసు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డిపిఎంఒ దామా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకూ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చర్మంపై స్పర్శ లేని, దురద లేని మచ్చలు, ఎర్రని రాగి రంగుల మచ్చలు, కనురెప్పలు మూసుకుని పోవడం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయిని అరికడదాం: ఎస్‌పి

ప్రజాశక్తి-నిజాంపట్నం

గంజాయి ఇతర మాదకద్రవ్యాలను సమూలంగా అరికట్టడానికి సూచించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను సమర్థవంతంగా అమలు పరచాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్లో నిర్వహించే క్రైమ్ రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిజాంపట్నం హార్బర్‌ను సందర్శించి పరిశీలించారు.

సముద్ర తీర ప్రాంతలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సమూలంగా కట్టడి చేయడానికి సూచించబడిన ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. నేరాలను నియంత్రించడానికి



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి తుషార్ దూడి

పగలు, రాత్రి సమయాలలో నిర్వహించే గస్తీ, పెట్రోలింగ్‌లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది తరచూ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. తమ సమస్యలను విన్నవించుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల ఎవరైనా అమర్యాదగా వ్యవహరించినా, కించపరిచే విధంగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంబంధిత కేసుల దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెడు నడత కలిగిన వారిపై, గతంలో వివిధ నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. నిజాంపట్నం హార్బర్ వద్ద తగిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పరివేక్షించుకుంటూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కూడళ్లు, కళాశాలలు, పాఠశాలలు, దేవాలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నేరాలను ఛేదించడానికి, వాటిని నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిబ్బంది యొక్క శాఖపరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట రేపల్లె రూరల్ సీఐ ఎ మల్లికార్జునరావు, నిజాంపట్నం ఎస్ఐ జీ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

పట్టణ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందని చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సమావేశపు హాలులో సాధారణ సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 32 అంశాలకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. సాదాసీదాగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం సత్యనారాయణ, మేనేజర్ శ్రీదేవి, వార్డు కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులోని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని అభివృద్ధి కమిటీ నిర్వాహకులు అన్నారు. శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు గ్రామానికి చెందిన ప్రముఖ పొగాకు వ్యాపారవేత్త గంట రాజేంద్రప్రసాద్ రూ.1.50 లక్షల సాయాన్ని అందజేశారు. ఈ నగదును కమిటీ వారికి అందజేశారు. కార్యక్రమంలో కోట హరిప్రసాద్, రంగిశెట్టి ఆంజనేయులు, కటారి సురేంద్రబాబు, ఓ నరసింహం, జి శ్రీనివాసరావు, కె శ్రీనివాసరావు, తులసి, శివ, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్సిడీ కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీతో కందులను రైతులకు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. కిలో 98 రూపాయల ప్రకారం నాలుగు కిలోలు ఎకరానికి అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలానికి 25 క్వింటాలు కందులు సప్లయి వచ్చాయన్నారు. కావున కంది సాగు రైతులు వారి సమీపంలోని రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించి విత్తనాల కందులను కొనుగోలు చేయాలని కోరారు.

ఎస్‌ఎంసి ఎన్నికపై నేడు నోటిఫికేషన్

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గురువారం ఉదయం 10 గంటలకు ఎస్‌ఎంసి ఎలక్షన్‌కు సంబంధించి నోటిఫికేషన్ ప్రతి పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శింపజేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకల్లా ఓటర్ల జాబితాను తయారుచేసి నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని అద్దంకి మండల విద్యాశాఖ అధికారులైన డి గంగాధర్‌రావు, బి సుధాకర్‌రావు తెలిపారు.

పెన్షన్ల పంపిణీకి 250 మంది అధికారులు

ప్రజాశక్తి-పంగులూరు

ఆగస్టు ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీకి పంగులూరు మండలంలో 250 మంది అధికారులను నియమించినట్లు ఎంపీడీవో మ్యాథ్యూ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 సచివాలయాల పరిధిలో మొత్తం 7,984 పెన్షన్లు ఉన్నాయని, అందుకుగాను 3,24,94,500 రూపాయలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

వృద్ధురాలి మృతిపై విచారణ

ప్రజాశక్తి-కారంచేడు: మండలంలోని కారంచేడు గ్రామంలో పాత మాలపల్లిలో నివాసం ఉంటున్న షేక్ రాజంబి(75) మంగళవారం రాత్రి మృతి చెందారు. అయితే దీనిపై ఆమె దగ్గర బంధువు గుంటూరు జిల్లాకు చెందిన షేక్ మస్తాన్‌వలి అనే వ్యక్తి కారంచేడు పోలీస్ స్టేషన్లో గురువారం నాడు ఫిర్యాదు చేశారు. తన చిన్నమ్మ రాజంబి మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయని, మృతురాలి తలపై గాయాలు, రక్తపు మరకలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వృద్ధురాలి మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రేపల్లె ఇన్‌ఛార్జి తహశీల్దారుగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండల ఇన్‌ఛార్జి తహశీల్దారుగా మోర్ల శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగరం మండల కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇన్‌ఛార్జి తహశీల్దారుగా రేపల్లె మండలానికి బుధవారం బదిలీపై వచ్చారు. గత ఆరు నెలలుగా తహశీల్దారుగా పనిచేస్తున్న చొప్ప రవీంద్రబాబు బుధవారం బదిలీ కావడంతో ఆ స్థానంలో శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రేపల్లె మండల సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. కార్యాలయానికి సమస్యలపై వచ్చే ప్రజలు నేరుగా తమను సంప్రదించవచ్చని అన్నారు. దళారులతో పనిలేకుండా నేరుగా వచ్చి సమస్య తెలపవచ్చని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు తహశీల్దారు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అనంతరం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వసతి గృహంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-చుండూరు

చుండూరు మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు కళాశాలలో బుధవారం చుండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఝాన్సీరాణి, వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో గురుకుల పాఠశాలలోని విద్యార్థులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వివిధ రకాలైన విష జ్వరాలు కలిగించే దోమలు, వాటి నివారణ, చికిత్స విధానాల గురించి వివరించారు. వివిధ రకాలైన అంటువ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. అవసరమైన విద్యార్థులకు క్యాంపులో తగు చికిత్స ఇచ్చారు. మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, హెచ్‌డి రాజకుమారి, సిహెచ్ఓ ఝాన్సీరాణి, ఏఎన్ఎం బ్యూలా, జ్యోతి, ఆశా వర్కర్లు సునీత, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్మశానానికి దారిలేక ఇక్కట్లు

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండలం అనంతవరం గ్రామంలో శ్మశానికి దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారంతా బురదమయం కావడంతో శవాన్ని తీసుకెళ్లాలంటే దేవుడు కనిపిస్తున్నాడని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఈ శ్మశానికి స్థలం 80 సంవత్సరాల క్రితం ఇచ్చినదే. ఆ తరువాత గ్రామ జనాభా పెరుగుతున్నప్పటికీ శ్మశానికి అదనంగా ఒక సెంటు స్థలం కూడా ఏ ప్రభుత్వాలు వచ్చినా ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో దళిత మినిస్టర్‌గా ఉన్న మెరుగు నాగార్జున దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా ఫలితం లేక పోయింది. తాజాగా బుధవారం గ్రామంలో తిరుపతి పృథ్వీ మృతి చెందగా ఆ శవాన్ని తీసుకెళ్లడానికి ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయినా నేటికీ దళితుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమయందు దయవుంచి శ్మశాన స్థలానికి వెళ్లే దారికి మరమ్మతులు చేయించాలని, శ్మశాన స్థల విస్తీర్ణాన్ని పెంచాలని గ్రామస్తులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి ప్రసాద్, అలపర్తి రామయ్య, కెవిపిఎస్ నాయకులు బడుగుల సుబ్బారావు, అనంతవరం గ్రామస్తులు ఉన్నారు.



బురద మార్గంలో ప్రజల ఇక్కట్లు

మాయమైన చేతిపంపు పాత ఇనుప కొట్లో ప్రత్యక్షం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పురపాలక సంఘ పరిధిలోని ఏడో వార్డులోని నర్రావారిపాలెం బట్టీల బడికి వెళ్లే రోడ్డులో మాయమైన చేతిపంపు వార్త ప్రజాశక్తిలో ప్రచురితమైంది. అయితే మాయమైన ఈ చేతిపంపు బుధవారం పాత పెట్రోల్ బంకు వద్ద ఉన్న పాత ఇనుప కొట్టు సామాన్ల వద్ద ప్రత్యక్షమైంది. గత నగర పంచాయతీ ఏర్పాటు చేసిన చేతిపంపు ప్రజలకు తాగునీటి అవసరాల కోసం వినియోగించాల్సిందిపోయి ఎవరికి వారే యథేచ్ఛగా గుర్తుతెలియని వ్యక్తి బోర్‌ను కట్ చేసి పాత ఇనుప దుకాణంలో ఉంచడం ఏమిటని స్థానిక నర్రావారిపాలెం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మాయమైన విషయం పురపాలక సంఘం అధికారులు తెలిసినప్పటికీ మిన్నకుండడంలో ఆంతర్యం అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు చర్చిస్తున్నారు.

పురావస్తు పరిశోధకుడి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అద్దంకి

ప్రముఖ పురావస్తు పరిశోధకులు, రోటరీ క్లబ్ వొకేషనల్ చైర్మన్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి 74వ పుట్టినరోజు వేడుకలు రోటరీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ చంద్రమౌళి మాస్టర్ మంచి ఉపాధ్యాయుడని, గొప్ప పురావస్తు శాసన లిపి పరిశోధకులని, మంచి సాహితీ వేత్తని, బహు గ్రంథ రచయితని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ల సమాజానికి సేవ చేయాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు వీరవల్లి రుద్రయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, నర్రా శ్రీలక్ష్మి, చెన్నుపాటి రామాంజనేయులు, వారణాసి రఘురామ శర్మ, అన్నమనేని వెంకటరావు, షేక్ మస్తాన్, ఆర్టిస్ట్ బాలు తదితరులు పాల్గొని బర్త్‌డే కేక్ కట్ చేసి చంద్రమౌళికి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతతో పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవ చేసే వారు బాధ్యతతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ డివి లలితకుమారి అన్నారు. భట్టిప్రోలు ఎంపీడీవో మల్లికార్జునరావు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఈవోపిఆర్‌డి ఊహారాణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి భట్టిప్రోలుకు వచ్చి ఎన్నికలను సజావుగా జరిపేందుకు మల్లికార్జునరావు విశేష కృషి చేశారన్నారు. ఎంతో సౌమ్యునిగా తోటి ఉద్యోగులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరితో ఆప్యాయతగా ఉండేవారని అన్నారు. జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి మాట్లాడుతూ మల్లికార్జున్‌రావు మండలంలో పనిచేసిన అతి కొద్దికాలంలోనే ప్రజల, ఇటు తోటి ఉద్యోగుల మన్ననలు కూడగట్టుకున్నారని, ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో వెలగాలని ఆకాంక్షించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం తల్లి లాంటిదని దానిని గౌరవిస్తూ విధులకు ఆటంకం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వెలగాలని సూచించారు. పాలనలో ఎన్ని అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పటికీ ధైర్యంగా చాకచక్యంగా వాటిని ఎదుర్కొంటూ ముందుకు నడవాలన్నారు. అనంతరం మల్లికార్జునరావు దంపతులను పలువురు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం హనుమంతరావు, మండల పరిపాలన అధికారి జలజ, కొల్లూరు, వేమూరు, రేపల్లె, నగరం ఎంపీడీవోలు, ఎంపీటీసీలు దున్న తిరుపతిబాబు, మురుగుడు శ్రీనివాసరావు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల సమైక్య, ఉపాధి హామీ పథకం సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



ఎంపీడీవో మల్లికార్జునరావు దంపతులను సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి

సిఐలు బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన గుంటూరు రేంజ్ ఐజి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గుంటూరు రేంజ్ పరిధిలో 24 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన సిఐలు తక్షణమే విధులలో చేరాలని ఉత్తర్వులలో ఐజి ఆదేశించారు.

సిఐ పేరు	ప్రస్తుత స్థానం	- బదిలీ స్థానం
టి.విజయకృష్ణ	సిసిఎస్ ఒంగోలు	- రావూర్ సర్కిల్, నెల్లూరు
ఎం.సుబ్బారావు	చీమకుర్తి పిఎస్	- చీమకుర్తి స్టేషన్
సిహెచ్ హజరత్తయ్య	దిశ, బాపట్ల జిల్లా	- సింగరాయకొండ సర్కిల్
వై.నాగరాజు	రేంజ్ విఆర్, గుంటూరు	- ఒంగోలు 1టౌన్
కె.అజయ్‌కుమార్	మహిళా పిఎస్-2నెల్లూరు	- ఒంగోలు తాలూకా

రైల్వే సేవల పెంపుదలపై

లోక్‌సభలో 'తెన్నేటి' ప్రస్తావన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న తెన్నేటి కృష్ణప్రసాద్

రైల్వే సేవలను మరింతగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని బాపట్ల లోక్‌సభ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ బుధవారం లోక్‌సభలో ప్రస్తావించారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అంశాలపై ఎంపి తెలుగులో మాట్లాడటం జరిగింది. విజయవాడ- గూడూరు ల మధ్య నాల్గవ లైన్ ప్రాజెక్ట్ ను త్వరగా మంజూరు చేయాలని కోరారు. దేశం మొత్తం మీద 73 రైల్వే స్టేషన్స్ అమత్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేస్తే అందులో బాపట్ల మరియు చీరాలను చేర్చడం హర్షించదగిన విషయం అని ప్రస్తావించారు. కోవిడ్ కు ముందు చాలా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు బాపట్ల, చీరాలలో ఆగేవని, కానీ కోవిడ్ తర్వాత అవి అందుబాటులో ఉండటం లేదన్నారు. జిటి ఎక్స్‌ప్రెస్, వందే భారత్, సంఘమిత్ర, జనశతాబ్ది వంటి పలు రైళ్ళను బాపట్ల, చీరాల స్టేషన్ లలో ఆపాలని కోరారు. పార్లమెంట్ పరిధిలోని రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జి లను త్వరగా పూర్తి చేయాలని కోరారు. బాపట్ల- విజయవాడ మధ్యలో ఇంటర్ సిటీ ట్రైన్ ను మంజూరు చేయాలని కోరారు. అమరావతి ని క్యాపిటల్ గా గుర్తించి నిధులు మంజూరు చేసిన ఆర్థికమంత్రికి, క్యాపిటల్ సిటీకి స్పెషల్ రైల్వే లైన్ కోసం రూ 2000 కోట్లు మంజూరు చేసిన రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సామాన్య మధ్యతరగతి ప్రజల కోసం 10 వేల నాన్ ఏసీ కోచ్ లతో వందే భారత్ రైళ్ళ ను అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. విజయవాడ నుంచి బెంగళూరు కు ఒకేరాత్రి లో చేరడానికి వందేభారత్ ట్రైన్ ను నడపాలని ఎంపి కోరారు.

ఎమర్జెన్సీ విమాన ల్యాండింగ్ సౌకర్యాలపై

మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకతి వైపరీత్యాలు, ఆకస్మిక పరిస్థితులు సంభవించినప్పుడు హైవేలపై విమానాలు అత్యవసరంగా దిగటానికి కల్పించిన సౌకర్యాలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీ సమాధానమిస్తూ గత 5 సంవత్సరాలలో దేశంలో అత్యవసరంగా హైవేలపై విమానాలు దిగటానికి మొత్తం 11 ప్రాజెక్టులు చేపట్టామన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో శింగరాయకొండ దగ్గర ప్రాజెక్టుకు సంబంధించి ప్రధాన సివిల్ పనులన్నీ పూర్తి కాగా, బాపట్ల జిల్లాలో రేణింగవరం దగ్గర ప్రాజెక్టు పనులు 2021 నవంబర్ నెలలో పూర్తయ్యాయన్నారు. అసోం రాష్ట్రంలో దిబ్రూఘర్ జిల్లాలోని ప్రాజెక్ట్, గుజరాత్ రాష్ట్రంలో దేవ్ భూమి ద్వారక జిల్లాలోని ప్రాజెక్ట్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగ్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో సంచోరే జిల్లాలోని ప్రాజెక్టు వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో మెడినీపూర్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు పూర్తి అయినట్లు తెలిపారు. అసోం రాష్ట్రంలో నాగాన్, బక్షా జిల్లాలు, రాజస్థాన్ రాష్ట్రంలో ఫలోడి, బార్మేర్ జిల్లాలలో ప్రతిపాదించిన మొత్తం 4 ప్రాజెక్టుల రిపోర్టులు తయారు చేశామని, సాధ్యత రిపోర్టులు వచ్చిన వెంటనే పనులు చేపడతామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- అనధికారిక లింక్ క్లిక్ చెయ్యొద్దు - 1930కి కాల్ చేయండి - ప్రజలకు జిల్లా ఎస్‌పి దామోదర్ సూచన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తక్కువ మొత్తంలో పెట్టుబడులు ఎక్కువ మొత్తంలో ఆదాయాలపేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ కోరారు. ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌లు కంపెనీ బ్రాండ్‌ను పోలిన వెబ్‌సైట్‌లను రూపొందించి సైబర్ మోసగాళ్లు మోసం చేస్తున్నారన్నారు. ఈ మోసపూరిత సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌ల ద్వారా స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ పై అనధికారిక కోర్సులు, చిట్కాలను అందిస్తాయని, పెట్టుబడిదారులను ఆకర్షించడానికి అధిక రాబడిని హామీ ఇస్తారని ఎస్‌పి తెలియజేశారు. నకిలీ ఉద్యోగి ఐడి కార్డ్‌లు, వాట్సాప్ ఛానెల్/ టెలిగ్రామ్ ఛానెల్‌ల ద్వారా పంపుతూ గ్రూపు సభ్యులను నమ్మించే ప్రయత్నం చేస్తారన్నారు. మొదట్లో తక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడులకు వచ్చిన లాభాలను నేరుగా బ్యాంకు అకౌంట్ కి పంపించి పెట్టుబడి పెట్టేవారికి నమ్మకం, ఆశ కలిగిస్తారన్నారు. తరువాత ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టేలా ప్రలోభ పెడతారని, ఇది నిజమని నమ్మి అత్యాశతో ఎక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడులకు వచ్చిన లాభాలను బ్యాంకు అకౌంట్ కి పంపించకుండా తమ వెబ్ సైట్ లో చూపిస్తారన్నారు. బ్యాంకు అకౌంట్ కి పంపించడానికి మరికొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలతో వలవేసి భారీ మొత్తంలో డబ్బు దోచేస్తారని ఎస్‌పి వివరించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా హెచ్చరిక మెసేజ్ లు.ప్రకాశం పోలీసు సోషల్ మీడియా ద్వారా అవగాహవన పోస్టర్లు/వీడియోలు రూపొందించి షేర్ చేయడం చేస్తున్నామన్నారు. పోలీసు అధికారుల ద్వారా గ్రామ/పట్టణాల్లో అవగాహన సమావేశాల ద్వారా ప్రకాశం పోలీసులు నిత్యం ప్రజల్లో సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తున్నామని ఎస్‌పి తెలిపారు.



ఎస్‌పి దామోదర్

సెబీ రిజిస్ట్రేషన్, స్టాక్ ఎక్స్ఛేంజ్ సభ్యత్వాన్ని తనిఖీ చేయడం ద్వారా బ్రోకర్ చట్టబద్ధతను ధవీకరించాలని ఎస్‌పి సూచించారు. త్వరిత లాభాలను అందించే ఆఫర్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్రోకర్లతో పరస్పర ట్రాన్స్‌క్షేషన్ చేస్తున్నప్పుడు అధికారిక కమ్యూనికేషన్ ఛానెల్‌లను మాత్రమే ఉపయోగించాన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దని ఎస్‌పి సూచించారు.తెలియని ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడింగ్ వాట్సాప్ /టెలిగ్రామ్ గ్రూపుల్లో చేరవద్దని, ఒకవేళ ఎవరైనా చేరితే ఎగ్జిట్ అయ్యి రిపోర్ట్ చేయాలన్నారు. అనధికారిక లింక్ లను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని, ఎటువంటి వాట్సాప్ /టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఎపికె ఫైల్స్ ను మొబైల్ నందు ఇన్‌స్టాల్ చేసుకోవద్దన్నారు. ఏదైనా సైబర్ మోసాన్ని వీలైనంత త్వరగా సైబర్ క్రైమ్ డాట్ జిఒవి డాన్ ఇన్‌లో నమోదు చేయాలని లేదా 1930కి కాల్ చేయాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ప్రజలకు సూచించారు.

తల్లి పాలు అమృత తుల్యం

- తల్లి పాలతో బిడ్డకు ప్రయోజనాలెన్నో..

- బ్రెస్ట్ క్యాన్సర్ నుంచి తల్లికి రక్షణ

- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నవ జాత శిశువులకు తల్లి పాలు అమృత తుల్యం. పుట్టిన నాటి నుంచి ఆరు నెలల పాటు తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. తల్లి పాలతో బిడ్డకు ఎన్నో ప్రయోజనాలతో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ నుంచి తల్లి రక్షణ పొందవచ్చు. ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. తల్లి పాల విశిష్టతపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం..

నవజాత శిశువులకు తల్లి పాలు పోషకాహారం. ఇందులో కొవ్వులు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, విటమిన్ల విభిన్న కూర్పు ఉంటుంది. రొమ్ము పాలలో సింబయోటిక్ బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు, ఇమ్యునోగ్లోబులిన్, ఏ వంటి మూలకాలు శిశువును రక్షించడంలో సహాయపడతాయి. అదే సమయంలో శిశువు రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యకరమైన అభివృద్ధికి సహకరిస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ), యునిసెఫ్ శిశువు జీవితంలో మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలని సిఫార్సు చేస్తున్నాయి. ఆరు నెలల కాలంలో పోషకాహారానికి సరిపడిన సురక్షితమైన కాంప్లిమెంటరీ ఘనమైన ఆహారాలు చేకూరుస్తాయి. ఈ దశలో శిశువు పోషకాలు, శక్తి అవసరాలను తల్లి పాలు మాత్రమే అందిస్తాయి. సుమారు రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

ముర్రు పాలు తాగించటం తప్పనిసరి

అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు (కొలొస్ట్రామ్) తాగించటం తప్పనిసరని వైద్యులు సూచిస్తున్నారు. కొందరు ముర్రుపాలు శిశువు ఇవ్వటానికి ఇష్టపడరని, మరికొందరు వీటిని తీసి బయట పారబోయటం సరైన చర్య కాదని ప్రసూతి వైద్యనిపుణులు సూచించారు. పుట్టిన మొదటి గంటలోపు తల్లిపాలు ఇవ్వడంతో నవజాత శిశువుకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా కాపాడుతోంది. నవజాత కాలంలో మరణించే



ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నవజాత శిశువులు పుట్టిన ఒక గంటలోపు తల్లి రొమ్మును పట్టుకోగల సామర్థ్యం ఉన్నప్పటికీ, అరవై శాతం మంది తల్లులు వారి శిశు వులకు ఇవ్వరు. పాలు రావటం లేదని పాల పీక ఇవ్వటం కూడా మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

తల్లి పాలతో బిడ్డకు ప్రయోజనాలెన్నో..

పుట్టగానే బిడ్డకు తల్లి పాలు తాగిస్తారు. ఆ సమయంలో పెదవులు, దవడలు ఉపయోగించి రొమ్ము పాలు తాగటంతో కండరాలకు వ్యాయామం అందుతుంది. ఈ కారణంగా పిల్లల్లో చెవి ఇన్ఫెక్షన్లు రావు. తల్లి పాలలోని ప్రత్యేక గుణాలు పిల్లలను స్థూలకాయులుగా మార్చకుండా ఉంటాయని అనేక పరిశోధనల్లో తేలింది. కత్రిమ పాలు తాగిన పిల్లల్లో స్థూలకాయులు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. తల్లి పాలల్లో ఉబ్బసం వ్యాధికి వ్యతిరేకంగా పోరాడే గుణాలు ఉంటాయి.

తల్లిపాటు బిడ్డకు శ్రేష్టం

డాక్టర్ చాపల శాంతకుమారి, ప్రసూతి వైద్యనిపుణులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించటంతో యాంటీ బాడీస్ పెరిగి వ్యాధినిరోధకశక్తి అభివృద్ధి చెందుతోంది. ఆరు నెలల పాటు పూర్తిగా తల్లి పాటు బిడ్డకు పోషకాహారం. ఈ సమయంలో మంచినీళ్ళు కూడా ఇవ్వకూడదు. సుమారు రెండేళ్ళ వరకు బిడ్డకు తల్లి పాలు ఇవ్వటం ద్వారా బిడ్డ సం పూర్ణ ఎదుగుదలకు దోహదపడుతోంది. తల్లి బిడ్డకు కూర్చొని మాత్రమే పాలు ఇవ్వాలి. పడుకొని పాలు ఇవ్వటం ద్వారా బిడ్డ తాగే క్రమంలో ఊపిరితిత్తులలోకి వెళ్లి ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం ద్వారా రొమ్ము క్యాన్సర్ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

తల్లికి కూడా ప్రయోజనం

బిడ్డకు పాలు ఇవ్వటం ద్వారా తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడే అవకాశాలును నియంత్రిస్తుంది. తల్లికి పాలు పడాలంటే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

నేడు జిజిహెచ్‌లో అవగాహన సదస్సు

తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొననున్నారు. కార్యక్రమంలో తల్లిపాల విశిష్టతను బాలింతలు, గర్భిణీలకు వివరించనున్నారు.

జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు

డాక్టర్ డి.సురేష్‌కుమార్, డిఎంహెచ్‌ఒ



తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నాం. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో బాలింతలు, గర్భిణీలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కలిగిస్తున్నాం. ఆరు నెలలు నుంచి 2 సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని వైద్యులు అవగాహన కలిగిస్తారు.

'ఎల్‌ఐసి' పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమం

ఎల్‌ఐసిఏఒఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్



మాట్లాడుతున్న రాజశేఖర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జీవిత బీమా సంస్థను కాపాడుకోవటం, ఏజెంట్ల వృత్తిని నిలబెట్టడం కోసం ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసి ఏఒఐ) దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో "ఐఆర్‌డిఏఐ నూతన ప్రతిపాదనలు- ఎల్‌ఐసి ఏజెంట్ల పై ప్రభావం" అనే అంశంపై సెమినార్ బుధవారం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు తలమానికంగా వున్న ఎల్‌ఐసి సంస్థను మోడీ మిత్రులైన అంబానీ, అదానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ఐఆర్‌డిఏఐ ద్వారా భీమా చట్టంలో అనేక మార్పులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కొత్త బీమా చట్టం పేరుతో ఎల్‌ఐసిపై నమ్మకంతో పెట్టుబడి పెట్టే వినియోగదార్ల ప్రయోజనాలకు భిన్నంగా మార్పులు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీమా సుగం, బీమా విస్తార్, బీమా వాహక్ అనే పద్ధతుల ద్వారా ఏజెంట్ల మనుగడకు ముప్పు తెచ్చే చర్యలను తీసుకుని వస్తుందన్నారు. దీంతో పాలసీ దారులకు, సంస్థకు వారధిగా ఉన్న ఏజెంట్లను ఉద్వాసన పలికేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఈ కుట్రను భగ్నం చేయడానికి దేశవ్యాప్త ఉద్యమం చేపట్టి ఏజెంట్ల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. పోరాటానికి ఏజెంట్లు అంతా సన్నద్ధంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర నాయకులు కె.బాలచంద్రం మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలు ఇవ్వడం, ఈ నెల 9న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచి అధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, నాయకులు ఆర్ శ్రీనివాసరావు, బివి రమణయ్య, కె. వెంకటేశ్వర్లు, ఎన్ బసవయ్య, టి.నాగేశ్వరరావు, సిహెచ్ నరసింహారావు, తిరుపతి నాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

కోరం లేక..

మార్కా'పుర' కౌన్సిల్ సమావేశం వాయిదా



హాజరైన కౌన్సిలర్ నాలి కొండయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో స్వపక్షంలో విబేధాలు భగ్గుమన్నాయి. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణపై కౌన్సిలర్లు రుసరుసలాడుతున్నారు. ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఏదోరకంగా నెట్టుకు వచ్చారు. ఇకపై నెట్టుకురావడం కుదరదని అలక పాన్పు ఎక్కారు. బుధవారం జరగాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసిపికి చెందిన కౌన్సిలర్లలో 9వ వార్డు కౌన్సిలర్ మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్ మినహా మిగిలిన అందరూ డుమ్మా కొట్టారు. టిడిపికి ఐదుగురు కౌన్సిలర్లు ఉండగా వారిలో 33వ వార్డుకు చెందిన కౌన్సిలర్ నాలి కొండయ్య ఒక్కరే హాజరయ్యారు. చైర్మన్ చిర్లంచెర్లతో కలుపుకున్నా ముగ్గురు మాత్రమే సభ్యులు అవుతారు. సాయంత్రం 4 గంటలకు సమావేశం జగాల్సి ఉండగా అధికారులు సాయంత్రం 6 గంటల వరకు కౌన్సిల్ సభ్యుల కోసం వేచి చూశారు. ఎవ్వరూ రాకపోవడంతో కోరం లేక వాయిదా వేస్తున్న మున్సిపల్ కమిషన్ ఇ.కిరణ్ ప్రకటించారు. సమావేశాం ఎప్పుడు నిర్వహిస్తామనే విషయం త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

మార్కాపురం మున్సిపాలిటీలో వైసిపి అధికారంలో ఉంది. చైర్మన్‌తో కలుపుకుని 30 మంది సభ్యులు ఉన్నారు. టిడిపి నుంచి ఐదుగురు మాత్రమే ఉన్నారు. కౌన్సిలర్లతో పాటు వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్‌లు కూడా దూరమయ్యారు. కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా ఖాశింలు కూడా హాజరు కాలేదు.

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ ఒంటెత్తు పోకడపై స్వపక్ష కౌన్సిలర్లు గుర్రుగా ఉన్నారని, బుధవారం నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కారని, కోరం లేక వాయిదా పడుతుందని 'ప్రజాశక్తి' ముందుగా చెప్పడం జరిగింది.!

డిఎల్‌పిఒగా 'భాగ్యవతి'


బాధ్యతలు చేపట్టిన భాగ్యవతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారిగా వై.భాగ్యవతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పొన్నలూరులో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ డిప్యూటేషన్ పై మార్కాపురం డిఎల్‌పిఓగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ మార్కాపురం తాలూకా సెక్రటరీ వి.శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి.. అభినందించారు.

'దేవీ సీఫుడ్స్'ను సందర్శించిన కలెక్టర్

- ముందు రొయ్యలు సాగు చేస్తున్న రైతులతో మాటామంతీ
- ప్రాసెసింగ్ యూనిట్లు ఎలా ఉంటాయని ఆరా..


దేవీ సీఫుడ్స్‌ను సందర్శిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని దేవీ సీఫుడ్స్‌ను బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సందర్శించారు. రొయ్యపిల్లల ఉత్పత్తి ప్రక్రియను, రొయ్యల సాగును, రొయ్యల ఎగుమతుల్లో భాగంగా చేపట్టనున్న ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. దేవిశ్రీ ఫుడ్స్‌కు సంబంధించి ఇక్కడ నుంచి ఏప ప్రాంతాలకు రొయ్యలు ఎగుమతులు అవుతున్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన గిరి, వేణు, మూర్తితో పాటు అక్కడ ఉన్న సిబ్బందితో సమావేశమయ్యారు. ఇక్కడ జరుగుతున్న విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రాసింగ్ యూనిట్లో రొయ్యలను ఏ విధంగా రైతులు వద్ద నుంచి తీసుకొచ్చి ఇక్కడ ఎలా చేస్తారు.? ఎలా ఎగుమతులు అవుతున్నాయి.? అనే విషయాలను ప్రొడక్షన్ మేనేజర్ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, రవికుమార్, వర్షిని, మత్స్య శాఖ సిబ్బంది ఉన్నారు.

కొత్తపట్నం: మండల పరిధిలోని గమళ్లపాలెంలోనున్న రవి హేచరీలో రొయ్య పిల్లల ఉత్పత్తిని, ఈతముక్కల గ్రామంలో రొయ్యల సాగును కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రొయ్యపిల్లల ఉత్పత్తి ప్రక్రియ, రొయ్యల సాగును, రొయ్యల ఎగుమతి ప్రాసెస్సింగ్ ప్రక్రియను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మత్స్య శాఖ అధికారులతో కలసి గమళ్ళపాలెంలోని రవి హేచరీను సందర్శించి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. సీ వాటర్ రిజర్వాయర్ యూనిట్, ఫీడ్ యూనిట్, షవర్ యూనిట్, స్టోర్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రవి హేచరీ నిర్వాహకులు సుబ్బారెడ్డి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా వివిధ యూనిట్ల పనితీరు గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈతముక్కల గ్రామ పరిధిలో చేపడుతున్న ఆక్వా కల్చర్‌ను పరిశీలించారు. రొయ్యలు సాగుచేస్తున్న ఆక్వా రైతు కుల్లూరు సుబ్బారావుతో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు, ఎకరాకు ఎంత ఖర్చు అవుతుంది, రొయ్య పిల్లలు ఎక్కడ కొనుగోలు చేస్తారు.. తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్య శాఖ సిబ్బంది, రవి హేచరీ మేనేజర్ సుబ్బారెడ్డి ఉన్నారు.


కొత్తపట్నంలోని హేచరీలో రొయ్యల సాగు గురించి తెలుసుకుంటున్న కలెక్టర్



మాట్లాడుతున్న పద్మావతి

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు సమన్వయంతో ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తత చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అధ్యక్షతన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ - డి సిపియు సారధ్యంలో బాలలు - మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలైన పోలీసు, విద్యా శాఖ, ఎక్సైజ్, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతి రాజ్ , సమాచార,పౌర సంబంధాల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య,ఆరోగ్య శాఖ, రైల్వే,లేబర్ మొదలైన శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమీషన్ సభ్యులు శ్రీమతి పద్మావతి జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే చేపట్టవలసిన నియంత్రణ చర్యలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ షాపులు, మద్యం దుకాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పిల్లల తల్లిదండ్రులతో కలిసి కమిటీలు మీటింగ్ లు జరపాలని, అవసరమైనచోట కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు నీలిమ వంశీలత, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారి కె ఉమ, బాలల సంరక్షణ అధికారి పురుషోత్తం, అడిషనల్ ఎస్పీ క్రైమ్ సత్యనారాయణ, డియం హెచ్.ఓ డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు.